# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 3

**అనౌన్సర్a:** క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలబైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు.

డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చీలో సీనియరు పాస్టరుగా ఉన్నారు.

డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సెమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్. ఈ కార్యక్రమాన్ని చూస్తున్నదుకు వందనములు. మీరు విన్నట్లుగా మన మధ్యనున్న ముగ్గురు అతిధులు, డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ లు ఉన్నారు, మనం ఇంతవరకు ప్రకటన గ్రంధంపై చేసిన అధ్యయనాన్ని, ఇప్పుడు మీరు ప్రేక్షకులకు క్లుప్తంగా చెప్పాలని కోరుతున్నాను. దేవుడు స్వయంగా తెలిపిన అద్భుతమైన సమాచారమిది. యేసు సంఘంతో చెప్పిన చివరి మాటలివి. మనం ఈ అంశాలను చర్చిస్తున్నాం. ఆ సంగతులను చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:** ఒకటవ అధ్యాయంలో, పునరుతానుడైన యేసు పత్మాసు దీవిలో యోహానుకు కనిపించి ప్రకటన గ్రంధాన్ని వ్రాయమని ఆజ్ఞాపించాడు. రెండు మూడు అధ్యాయాలు ఆసియామైనరులో సముద్ర తీరాన ఉన్న ఏడు సంఘాలకు యేసు వ్రాసిన లేఖలు. ఆ తర్వాత నాలుగవ అధ్యాయంలో ఈ దృశ్యం నాటకీయంగా మారిపోయింది. పరలోకంలో తెరువబడిన తలుపును చూశానని, ఇక్కడికి ఎక్కిరమ్ము, జరుగవలసిన వాటిని నీకు చూపిస్తాననే యేసు స్వరాన్ని విన్నానని యోహాను వ్రాశాడు. నాలుగవ అధ్యాయంలో, యోహాను పరలోకంలో ఒక సింహాసనాన్ని చూచి, వర్ణించరాని దాన్ని వర్ణించే ప్రయత్నం చేసాడు. తండ్రియగు దేవుడు సింహాసనంపై ఉన్నాడు. మహిమకరమైన వెలుగు మరకతంలా ప్రకాశించే ఏడురంగుల ధనుస్సు సింహాసనం చుట్టూ ఉన్నది. దాని ముందు గాజులాంటి సముద్రం దేవునిదగ్గరకు వెళ్ళలేమని తెలిసింది. దేవుని వద్దకు, సింహాసనం వద్దకు ఎలా వెళ్ళాలి? ఆయననేలా చూడాలి? క్రీస్తు రక్తం ద్వారా సింహాసనం వద్దకు వెళ్ళుటకు మనకా ధైర్యం కలిగిందని బైబిలు అన్నది. నాలుగవ అధ్యాయంలో పరలోక వాసులందరూ దేవుని ఎదుట సాగిలపడి సృష్టికర్తగా ఆయన్ను ఆరాధించారు.

తరువాత ఐదవ అధ్యాయంలో పెద్ద సమస్య తెలుపబడింది ఏడు ముద్రలు వేసియున్న గ్రంధం దేవుని చేతిలో ఉంది. ఆ ముద్రలను తీసి ఆ గ్రంధాన్ని విప్పి లోపలి సందేశాన్ని చదివి దేవుని రాజ్యాన్ని ఈ లోకానికి తెగల

యోగ్యుడు ఎవడును అక్కడ కనబడలేదు. దేవుని గొర్రెపిల్ల వచ్చినపుడు ఈ సమస్య పరిష్కారమైనది. పరలోక వాసులందరూ దేవుని గొర్రెపిల్ల క్రీస్తును ఆరాధించారు. ఈ అధ్యాయాల్లో క్రీస్తు దేవుడనే సంగతి స్పష్టంగా ఉన్నది. ప్రకటన గ్రంధ లక్ష్యం మన దృష్టిని ఆయన పైకి తిప్పడమే ఇది క్రీస్తును గురించిన ప్రకటన.

**ఆంకర్ బర్గ్:** ఔను. ఇక్కడ ఒక గొప్ప సమస్య ఉత్పన్నమయిందని ప్రకటన గ్రంథం మనకు తెలియచేస్తున్నది. ఐతే, ఆ సమస్యను గురించి పరిష్కారాన్ని గురించి మాట్లాడేందుకు ముందు, మేము మరొక ముఖ్యమైన విషయాన్ని చెప్పాలి. ప్రకటన 3-4 ఆధ్యాయాలలోనే కాక ఇంకా ఇతర చోట్లలో కూడా ఇరవై నలుగురు పెద్దలు కనబడుతున్నారు. తెల్లని వస్త్రాల్ని ధరించుకుని సింహాసనం ముందు కూర్చుని ఉన్న ఈ ఇరవై నలుగురు పెద్దలెవరని అనేక వాదాలున్నాయి. రోన్ ఈ భిన్నాభిప్రాయాల్ని వివరించి మనం దేనినంగీకరించాలో చెప్పండి.

**డా. రోన్ రోడేస్:** వీరు దేవదూతలని కొందరన్నారు. చాలా మంది ప్రజలు ఈ అభిప్రాయాన్ని అంగీకరిస్తున్నారు. ఐతే వాక్యపు వివరణను బట్టి ఇది నిజంలా కనిపించడం లేదు. ఉదాహరణకు వీరిని పెద్దలన్నారు. మనం మనుష్యులను పెద్దలంటాము కాని, దేవదూతల్ని పెద్దలనడం బైబిల్లో ఎక్కడా కనబడదు. అంతేకాక, ప్రకటన గ్రంథం మొత్తంలో, దేవదూతలు పెద్దలు వేర్వేరు వ్యక్తులుగా చెప్పబడడాన్ని గమనించగలం. అనగా, పెద్దలు ఒక వేల దేవదూతలు కాకపోవచ్చు. మూడవదిగా, పెద్దలు ప్రకటన ఐదూ, తొమ్మిదిలో ఒక విమోచన గీతాన్ని పాడడమనేది సర్వ సాధారణం. దేవా దూతలిలా పడటం అసహజం, ఎందుకంటె వారికి దీనిలోభాగం లేదు. కనుక వారు దేవదూతలని నేననుకోను.

మరికొందరు, వీరు సంఘమని, ఇశ్రాయేలని అన్నారు. ఐతే ఈ అభిప్రాయంలోని సమస్య ఏమంటే, దానియేలు గ్రంథం 12 వ అధ్యాయం ప్రకారం క్రీస్తు రెండవ రాకడ వరకు ఇశ్రాయేలు పునరుద్ధరింపబడదు.

కనుక, ఇది సంఘమనే మన అభిప్రాయానికి వస్తున్నాం ఇరవై నలుగురు పెద్దలు సంఘాన్ని సూచిస్తున్నారు. ఒక కారణాన్ని బట్టి ఇలా చెప్పారు. ప్రకటన 2, 3, అధ్యాయాలలో సంఘాలకు లభిస్తాయని చెప్పబడిన ఫలితాల్ని గమనిస్తే కిరీటాన్ని ధరించడం, సింహాసనంపైన కూర్చోవడం, తెల్లని వస్త్రాన్ని ధరించడం లాంటి ఫలితాలున్నాయి. ఇరవై నలుగురు పెద్దల్ని ఈ మాటలే వివరిస్తున్నాయి. ఇది సంఘాన్ని స్పష్టంగా చూపిస్తున్నదని అనుకుంటున్నాను.

దీన్లో మరొక అద్భుతమైన అంశం ఉన్నది. సంఘం పైకెత్తబడడమనేది శ్రమల కాలానికి ముందే జరుగుతుందనే అభిప్రాయంతో ఇది పూర్తిగా అంగీకరిస్తున్నది. శ్రమల కాలం తర్వాత ఇది అనుగుణ్యంగా ఉండదు గాని శ్రమలకాలానికి ముందు ఇది అనుగుణ్యమౌతుంది. ఇరవై నలుగురు పెద్దలెందుకంటే, ఈ సంఖ్యా క్రీస్తు శరీరానికి మొత్తం సంఘానికి ప్రతీకగా ఉన్నది. ఈ అంశాన్ని మనం మొదట దినవృత్తాంతాలు 24 అధ్యాయంలోని ఇరవై నలుగురు యాజకుల్ని బట్టి గ్రహించగలం ప్రకటన గ్రంధంలో మనల్ని యాజకుల రాజ్యమన్నారు కనుక ఇదంతా సరిగా ఉన్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను, మార్క్, ఇప్పుడు మరో ముఖ్యంశాన్ని చూద్దాం. సరేనా? ఐదవ అధ్యాయంలో లోపటను వెలుపటను వ్రాత కలిగి ఏడు ముద్రలు గట్టిగా వేసియున్న గ్రంధము సింహాసనమందు ఆసీనుడైయున్నవాని కుడి చేత చూచితిని. ముద్రలు తీసి గ్రంధమును విప్పుటకు యోగ్యుడు ఎవడని బలిష్టుడైన యొక దూత బిగ్గరగా ప్రచురింపగా చూచితిని ఇక్కడే పెద్ద సమస్యవస్తున్నది పరలోకమందు, భూమిమీద, భూమిక్రింద గ్రంధాన్ని విప్పుటకు చూచుటకైనా ఎవరికినీ శక్తి లేదు.

ఆ గ్రంధమును విప్పుటకైనను, ఎవ్వరూ లేరని పరలోకంలో యోహాను బహుగా దుఖిస్తూ ఏడుస్తూ ఉన్నాడు. ఆ గ్రంధము, ఆ ఏడు ముద్రలనగా ఏమిటి? మీరు దీన్ని లోతుగా పరిశీలించారు. ఇదేమిటి?

**డా. మార్క్ హిట్చ్ కాక్:** ఈ గ్రంధం లోపటా, వెలుపటా వ్రాయబడినందున ఇది చాలా ముఖ్యమైనది, ఆ కాలంలో, సాధారణంగా గ్రంధాలు రెండు వైపులా వ్రాయబడవు. కనుక ఇదేమైనప్పటికి అధిక సమాచారం కలిగి ఉన్నందున చాలా ముఖ్యమైనది. దీన్ని గురించి అనేకులు రకరకాల అభిప్రాయాల్ని తెలిపారు ఇది క్రొత్త నిబంధన గ్రంథమని కొందరు తలంచారు. ఇది విమోచన గ్రంథమని కొందరన్నారు. గొర్రెపిల్ల జీవగ్రంథం భూమికి హక్కు పత్రం, అనేక తీర్పులున్న పట్టిక, మానవుని పాపముల గ్రంధం అంత్యదినపు తోలు చుట్ట. ఇలా అనేక అభిప్రాయాలు.

ఏడు ముద్రలతో ముద్రించబడిన ఆ కాలపు పత్రాలను మనం పరిశీలిస్తే, ఆ కాలంలో వీలునామాలు, లేక నిబంధనలు మాత్రమే ఏడు ముద్రలతో ముద్రించబడుతుండేవి. కనుక ఇది వారసత్వం, ఇది వీలునామా. నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్త్యముగా ఇచ్చెదనని కీర్తనల గ్రంధమున్నది. కనుక, ఇది లోకానికి అక్షరాలా స్వాస్థ్యమునిస్తున్నది.

తండ్రి కుడిచేతిలోని గ్రంధాన్ని విప్పుటకు యోగ్యుడైన వాడెవడును లేడని యోహాను పరలోకంలో ఎందుకు బహుగా ఏడుస్తున్నాడంటే, ఆ గ్రంధం విప్పబడక పోతే, ఈ లోకాన్ని గురించిన దేవుని సంకల్పం ఎన్నడు నెరవేరదని అతడు గ్రహించాడు. మెసయ్య తిరిగి వచ్చి ఈ లోకాన్ని పరిపాలించాలనేదే దేవుని సంకల్పం. గ్రంధాన్ని విప్పుటకు అక్కడ అందరు సంతోషగానాలు చేస్తున్నారు. క్రొత్త పాత పాడుతున్నాడు ఎందుకంటె, గ్రంధాన్ని విప్పడానికి ఆయనకు యోగ్యత ఉన్నది నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, మనుష్యులను విమోచించావని వాక్యం చెబుతున్నది. కనుక యేసు తన మరణం ద్వారా పాపానికి పరిహారం చెల్లించినందున స్వాస్థ్యాన్ని తీసుకునే యోగ్యుడు అయ్యాడు. దేవుని గ్రంధం విప్పబడిన తర్వాత సంగతులు ప్రకటన గ్రంధంలో వ్రాయబడినాయి.

ఆరవ అధ్యాయంలో ముద్రలు విప్పబడడాన్ని చూడగలము. ఎనిమిదవ అధ్యాయంలోని ఏడవ ముద్రలో ఏడు బూరాలను చూస్తున్నాము. తర్వాత పదహారవ అధ్యాయంలో ఎదవా బూర తీర్పులో ఏడు పాత్రలున్నాయి. తర్వాత తోలుచుట్ట చివరగా తరువబడినపుడు పంతొమ్మిదవ అధ్యాయంలో యేసు మహిమ ప్రభావములతో తరిగి వచ్చి తన రాజ్యాన్ని ఈ లోకంలో స్థాపించి ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తాడు.

**ఆంకర్ బర్గ్:** ఎడ్, దీన్ని గురించి లోతుగా చర్చించాలి. యేసు క్రీస్తు వివరణ ఇక్కడ సూచన ప్రాయంగా ఉన్నది. ఆయన వధింప బడిన గొర్రెపిల్ల తండ్రి చేతిలో నుండి యేసు, తోలు చుట్టను తీసుకోగానే ఆయన అర్హుడని దూతలు పాడారు. వధింపబడిన గొర్రెపిల్ల, శక్తి ఇశ్వర్యం, జ్ఞానం, బలం, ఘనత, మహిమ, స్తోత్రం పొందుటకు అర్హుడని వాక్యం చెబుతున్నది. ఐతే – ఎందుకని – మనమిక్కడ కొంచం ఆగాలి, మీరు బైబిలు అధ్యయనములో దీన్ని బోధిస్తున్నట్లయితే యేసు గ్రంధాన్ని విప్పుటకు యోగ్యుడని ఎందుకన్నారో చెప్పండి.

**హిండ్సన్:** ఎందుకంటె యేసు ఇక్కడ వధింపబడిన గోర్రేపిల్లలా రక్త సిక్తంగా కనబడుతున్నాడు. యోహాను బహుగా ఏడుస్తూ తండ్రియగు దేవుని ప్రక్కన సింహాసనంపై కూర్చుని ఉన్న యేసును చూస్తున్నాడు. కనుక అధ్యాయం యేసు దేవుడని వివరిస్తున్నది. నాలుగవ అధ్యాయంలో సెరాపులనబడిన మహా దూతలు పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు అంటూ అరుస్తున్నారు. ఆదిలో గ్రీకులో వ్రాయబడిన క్రొత్త నిబంధనలో ఇది హాగియోస్, హాగియోస్, హాగియోస్ తర్వాత 'అక్సియోస్' ను యోగ్యుడని అనువదించారు. ఇది పదాల గారడీలా ఉన్నది. ఇవి గ్రీకు భాషలో ఒకేలాగుంటాయి. మనకు యోగ్యత నిచ్చేది మన ఆరాధన అది పరిశుద్ధమైనది. యేసు క్రీస్తుకు మాత్రమే, ఆ గ్రంధాన్ని తీసుకుని, ముద్రలను విప్పి న్యాయ తీర్పును ప్రకటించుటకు తగిన అర్హత ఉన్నది. యేసు మన ఆరాధనకు యోగ్యుడు ఐదవ అధ్యాయం చివరలో పరలోక వాసులందరు సాగిలపడి ఆయనను ఆరాధిస్తారు.

నాలుగు, ఐదవ అధ్యాయాలను చదివి క్రీస్తు దేవుడని చెప్పకుండా ఉండలేము. అది మనకళ్లెదుట స్పష్టంగా కనిపిస్తుంది ఈ అంశం, తర్వాత, సంఘ చరిత్రలూ సృష్టింపబడలేదు. లేదు. ఇది ఆరంభం నుండి క్రొత్త నిబంధన సందేశంలో ఒక భాగంగా ఉన్నది. ఆయన మానవ రూపంలో వచ్చిన దేవుడు. పాపం లేని రక్షకుడు మన పాపాల కొరకు మరణించి తిరిగి లేచి రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా పాలించబోతున్నాడు.

**ఆంకర్ బర్గ్:** ఇప్పుడు ప్రకటన గ్రంథంలో దేవుడు మనకు తెలిపిన అద్భుతమైన సంగతుల్ని చర్చించుకుంటున్నాం. ఈ కార్యక్రమం ప్రారంభించినప్పుడు మీరు ప్రజలకు ఒక ముఖ్యమైన సంగతిని చెప్పారు. ప్రకటన గ్రంథం పరలోకంలో జరుగుతున్న సంగతులను భూలోకంలోని సంగతులను అటూ, ఇటూ బోధిస్తున్నాడని చెప్పారు. పరలోకంలో ఏమౌతుంది? భూలోకంలో ఏమౌతుంది? వివరించండి.

**హిట్చ్ కాక్:** ఔను, ప్రకటన గ్రంథంలోని దృశ్యాలు పరలోకానికి భూలోకానికి మధ్య అటూ ఇటూ మారుతూ వెలుతుంటాయి ఈ సంగతిని ప్రకటన 4, 5 అధ్యాయాలలోను, ఆ తర్వాత ఆరవ అధ్యాయంలోను స్పష్టంగా చూడగలం. నాలుగూ, ఇదు అధ్యాయాలలో దేవుని సింహాసనం చుట్టు ఉన్న దృశ్యం అద్భుతంగా వర్ణించబడింది. దేవుడు సింహాసనంపై నున్నాడు. అందరూ ఆరాధిస్తుండగా ఆ వివరణ ముగుస్తున్నది. తర్వాత ఆరవ అధ్యాయంలోకి వస్తే మళ్ళీ మనం భూమికి దిగివస్తాం. ఆరాధన నుండి యుద్ధం లోకీ వెళ్తాం ఐతే ప్రకటన గ్రంథంలోని వివరణ పరలోకానికి భూమికి మధ్య ఎందుకు మారుతున్నదంటే, ఇది మనల్ని పరలోకానికి తీసుకువెళ్ళి సింహాసనంపై దేవుడున్నాడని చూపిస్తుంది. కనుక, ఇక్కడ భోలోకంలో జరుగుతున్న సమస్తం, పరలోకంలో దేవుని సింహసనంచే నియంత్రించబడుతున్నదని గ్రహించాలి. ఈ అంశం మనం జీవిస్తున్న ఈ కష్టాల కాలంలో మనకు అధికమైన ఆదరణ ఇస్తుంది. ఇప్పుడు లోకంలో మనకు అర్థంకాని సంగతులు జరుగుతున్నప్పుడు పరలోకంలోని దేవుడు వీటిని జరిగిస్తున్నాడని గ్రహించి మనం ఆదరణను పొందగలం.

**ఆంకర్ బర్గ్:** మంచిది. రోన్ మొదటి ముద్రను గమనిద్దాం ఏమిటది? తెల్లని గుర్రంపై ఒకడు విల్లుతో కూర్చుండి యుండెను. అతనికొక కిరీటమియ్యబడెను. అతడు జయించుచు జయించుటకు బయలువెళ్ళెను (ప్రకటన 6:2) వివరించండి.

**రోడేస్:** చూడండి అతడు తెల్లని గుర్రంపై కూర్చున్నాడు గనుక అతడే యేసు క్రీస్తని నేడు చాలా మంది చెబుతున్నారు. ప్రకటన పదకొండు యేసు తెల్లని గుర్రంపై కూర్చున్నట్లు చెబుతున్నది. ఐతే, ఇది సందర్భానుసారంగా లేదు. నిజానికి మొదటి నాలుగు ముద్రల తీర్పులలో నలుగురు గుఱ్ఱపు రౌతులున్నారు. ఈ నలుగురు గుఱ్ఱపు రౌతులకు, ఈ భూమిపైన జరుగబోతున్న దేవుని తీర్పులతో సంబంధ మున్నది. మొదటి ముద్రను విప్పినప్పుడు, యెర్రని గుఱ్ఱంపైన ఒకడు కూర్చుని ఉన్నాడు. ముద్రలన్ని తీర్పులతో సంబందించినవిగా ఉన్నవి. కనుక, ఇతడు యేసు కాదు. ఇతడు క్రీస్తు విరోదిలా ఉన్నాడు. అతడు జయించుచు జయించుటకు బయలుదేరాడు. అతనికి విల్లు ఉన్నది, బాణంలేదు. అనగా అతడింకా యుద్ధాన్ని ప్రారంబించలేదు గాని, అవసరమైతే యుద్ధం చేసే ఆయుధాలున్నాయి. అనగా ఇతడు ఇశ్రాయేలు మీద, మధ్య ప్రాచ్య దేశాల మధ్య ఒక నిబందనను తీసుకురాగలడు. అతడికి సైనిక బలమున్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను మళ్ళీ మనం దానియేలు గ్రంధాన్ని గమనిస్తే క్రీస్తు విరోధి ఇశ్రాయేలులో ఒక నిబంధనను చేసుకున్నాడని తెలుసుకోగలం ఈ శాంతి ఒప్పందం మొత్తం ఏడు సంవత్సరాలవరకు నిలుస్తుంది.

**రోడేస్:** ఔను.

**ఆంకర్ బర్గ్:** మనమా చర్చకు వెళ్ళడానికి ముందు రెండవ ముద్రను గమనిస్తే ఆ రౌతు బయలుదేరిన తర్వాత శాంతి వచ్చినట్లున్నది తర్వాత భూలోకంలో సమాధానం లేకుండా యుద్ధం వచ్చిందని తెలుస్తున్నది ఏం జరిగింది?

**రోడేస్:** భూలోకంలో సమాధానం లేకుండా చేయబడిందంటే, దానికి ముందు సమాదానం ఉన్నదన్నమాట. అనగా క్రీస్తు విరోధి పాలనలో లోకంలో సమాధానమున్నది. ఐతే ఇప్పుడు, రెండవ ముద్రను విప్పినప్పుడు రెండవ రౌతురాగానే, సమాధానం లోకంలోంచి తొలగింది. వాక్యంలో చూస్తే – "(రక్తాన్ని సూచించే) యెర్రని మరో గుఱ్ఱం బయలుదేరింది. మనుష్యులు ఒకనినొకడు చంపుకుని, సమాధానం లేకుండా చేసేందుకు అతనికి అధికారమివ్వ బడింది. అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను" (ప్రకటన 6:3-6). ఖడ్గం తన పనిని చేస్తున్నందున లోకంలో సమాధానం లేకుండా పోయిందని ఇది సూచిస్తున్నది.

**హిండ్సన్:** జాన్, తర్వాతి అధ్యాయాలలో జరుగబోయే సంగతులను ఈ నలుగురు రౌతులు సూచన ప్రాయంగా తెలుపుతున్నారని నేననుకుంటున్నాను. ప్రకటన గ్రంధం మొదట ముందుకు చూడు, తర్వాత వివరాలు తెలుస్తాయనే పైఖరిలో వ్రాయబడినట్లు ఉన్నది. క్రీస్తు విరోధి వస్తున్నాడు, తెల్లని గుర్రం, యుద్ధం వస్తున్నది యెర్ర గుఱ్ఱం, నల్లని గుఱ్ఱం మృత్యువును తెస్తున్నది.

**ఆంకర్ బర్గ్:** ఔను, చివరి రెండిటినీ చూడండి. ఇక్కడ నల్ల గుర్రముంది. ఇదిగో నల్లని గుఱ్ఱం కనబడెను దానిపై నాకొకడు త్రాసు చేతపట్టుకుని యుండెను. దేనారానికి ఒక సేరు గోదుమలు, దేనారానికి మూడు సేర్ల యవలు, నూనెను, ద్రాక్షారసాన్ని పాడుచేయవద్దని ఆ నాలుగు జీవుల మధ్య ఒక స్వరం పలికినట్లు నాకు వినపడింది" ( ప్రకటన 6:5-6), అనగా ఆహార ధాన్యాల వెలలు పెరిగిపోయాయి. ఐనప్పటికీ ద్రాక్షారాసాన్ని కొని దాచుకోగలిగిన ధనికులు అక్కడ ఉన్నారు. ఐతే, లోకంలో పలువురు పేదలుగా కరువులలో చనిపోతున్నారు. అక్కడ నుండి చెప్పండి.

**హిండ్సన్:** చూడండి, యుద్ధం వలన ప్రజలకు తప్పక బాధలు కలుగుతాయి.

**ఆంకర్ బర్గ్:** నిజం.

**హిండ్సన్:** కరువులేర్పడతాయి. మరనాలుంటాయి. "పాతాల లోకం దానిని వెంబడించిందనే" విషాద దృశ్యం చూస్తాం. మృత్యువు ఈ లోకంలోనికి వచ్చి, శవాలను, శవ వాహనంలో వేసి తీసుకువెళ్లినట్లు అతడు ఊహించినట్లుంది. యుద్ధం తర్వాత ఆ ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్నాడు. ప్రజలు మరణిస్తున్నారు. ప్రకటన గ్రంధంలో చాలా కఠినమైన అంశం. ఇదే. దీన్ని చదివితే భయమేస్తుందని ప్రజలంటారు. మనల్ని భయపరచేందుకు కాక, మనల్ని యేసు రాకకు సిద్ధ పరిచేందుకే ఇది వ్రాయబడింది. ఆయనతో వెళ్లేందుకు వెంటనే సిద్ధ పడండి. మీరు, వెనుక వదలి వెయ్యబడకూడదు. ఇది అవిశ్వాసులకు దుర్వార్త విశ్వాసులకు శుభవార్త. అవిశ్వాసికిది దుర్వార్త.

**ఆంకర్ బర్గ్:** మార్క్. నాలుగో ముద్రను విప్పితే ఏమౌతుందో చూద్దాం. యుద్ధం వచ్చింది. తీవ్ర ఫలితాలు కలిగాయి. నేను చూడగా పాండు వర్ణపు గుర్రం కనబడించి. దానిపై కోర్చున్న వాని పేరు మృత్యువు. పాతాళం వానిని వెంబడించెను. (8 వచనం). దీనిని వివరించండి.

**హిట్చ్ కాక్:** మరణాలు అత్యదికమౌతాయని ఇది తెలుపుతున్నది. కేవలం ఈ ఒక్క తీర్పులో భూమిపై నాలుగో వంతు ప్రజలు చనిపోతారని వాక్యం చెబుతున్నది. ఇలాంటి సంగతులను లోకంలో నాలుగో వంతనే ఈ సంఖ్యను మనం త్వరత్వరగా చదువుకుంటూ వెళ్ళిపోతాం. ఐతే వీరి మొత్తం ప్రజల్లో నాల్గవ వంతు. సంఘం పైకెత్తబడిన తర్వాత లోకంలో ఆరు బిలియనుల ప్రజలు మిగిలారనుకోండి అనగా, ఈ తీర్పులలోని ఒక దానిలో లోకంలో దాదాపు ఒకటిన్నర బిలియనుల ప్రజలు తప్పక చనిపోతారన్నమాట. ఇదెంత తీవ్రమైనదో చూడండి. కొన్ని సార్లు ఇలాంటి విషయాల్ని మనం నమ్మలేము. ఎందుకంటె దేవుడు ప్రేమామయుడని మనకు తెలుసు. అది నిజం. ఐతే దేవుడు ఈ లోకానికి తీర్పు తీర్చబోతున్నాడు. ఇది కఠినమైన తీర్పు. కరువులతో, తెగుళ్ళతో ప్రజలు చనిపోతారు. ఖడ్గం వలన చనిపోతారని వాక్యమన్నది. క్రూరమృగాల వలన చనిపోతారని ఉన్నది. క్రూర మృగాలనగా ఏమిటని కొందరు అడుగుతారు. ఐతే, క్రూర

మృగాలనే పదం ఇతర చోట్ల లోకంలోని బలమైన రాజుల విషయంలో వాడబడింది. కనుక నియంతల వలన చంపబడతారమే క్రీస్తు విరోధిని మ్రుగమని చెప్పారు. వీరి క్రియల మూలంగా లోకంలోని అనేక లక్షల కోట్ల మంది చనిపోతారని వాక్యమ చెబుతున్నది.

**ఆంకర్ బర్గ్:** ఐదవ ముద్రలో హతసాక్షుల సంగతులున్నాయి మీరన్నట్లుగా నియంతలు, క్రీస్తు విశ్వాసులను చంపివేశారేమో. సంఘము పైకేత్తబడిన తర్వాత జరిగిన ఈ వినాశనమంతా క్రీస్తు విశ్వాసుల వలననే వచ్చిందన్నారేమో. కనుక వారు విశ్వాసుల్ని చంపారు. ఏదో కారణాన్ని బట్టి, వాక్యం నిమిత్తం హామిచ్చిన సాక్ష్యం నిమిత్తం వధింపబడిన వారి ఆత్మల్ని భలిపీటం క్రింద చూశానని యోహాను వ్రాసాడు. వారు అధిక సంఖ్యాకులు. ఔను. ప్రతీకారం చెయ్యమని అడుగుతున్నారు. రోన్. ఏం జరుగుతున్నదిక్కడ?

**రోడేస్:** అత్యధిక సంఖ్యలో విశ్వాసులు చంపబడతారు. వారు పరలోకంలో స్పృహలో ఉన్నారని గమనించండి. వారి శరీరాలింకా ఈ లోకంలోనే ఉన్నాయి గాని వారు పరలోకంలో దేవునితో మాట్లాడుతున్నారు. ఇది అబద్ధ మతం ఈ లోకంలోకి రాబోతున్న దాని తర్వాత అధ్యాయాల్లో చెప్పబడిన సంగతిని నాకు గుర్తుచేస్తున్నది. ఈ అబద్ధ మతం హత సాక్షుల రక్తాన్ని తాగి మత్తెక్కి ఉన్నది. కనుక అబద్ధ మతం అదేమైనా గాని, విశ్వాసులను చంపివేయ బోతున్నది. చూడండి, ఈ అబద్ధ మతస్తులు, క్రీస్తు విశ్వాసుల్ని తప్ప మిగిలిన వారినందరినీ ప్రేమిస్తూ, అందరినీ కౌగాలించుకుంటూ ఉంటారు. విశ్వాసుల్ని హతమారుస్తున్నదివారేనని మీరు ఆలోచిస్తున్నట్లైతే మేము చెప్పిన సంగతి మీకు వివరణ నిస్తుంది.

**ఆంకర్ బర్గ్:** మీరిక్కడ ఒక చక్కని సంగతి చెప్పారు, ప్రకటన గ్రంధం విశ్వాసులకు శుభవార్త అనీ, అవిశ్వాసులకు దుర్వార్త అనీ చెప్పారు. ఎందుకంటే శ్రమల కాలంలో మనం చిక్కుకో కూడదన్నారు. దాన్ని వివరించండి.

**హిండ్సన్:** ఇక్కడ అన్ని వ్యవహారాలు చెడిపోతూ ఉన్నవి. అనేకుల మరణం, సైనికుల దాడులు, యుద్ధాల కాలం దేవుడు గ్రహాల మూలంగా లోకానికి తీర్పునిస్తున్నాడు. మానవుల పాపాలకు ఫలితమిది. దేవుడు క్రూరుడు కాదు. ప్రపంచం పైనుండి నా అభయహస్తాన్ని తొలగించి మానవుల పాపాలకు వారు శిక్షను అనుభవించులా చేస్తానని చెబుతున్నాడు. దీనికి సూచనల్ని మన జీవిత కాలంలోనే చూస్తున్నాం. ఇప్పుడీ శ్రమకాలంలో శిక్షకు హద్దులుండవు నేను వదిలివేయబడి ఆ తర్వాత రక్షణ పొందుతానని చెప్పే సమయం కాదది. ఇప్పుడు దేశంలో, నీ ప్రాంతంలో శాంతి సమాధానాలున్న ఈ కాలంలో నీవు క్రీస్తు వద్దకు రావు ఆయన కోసం జీవించాల్సినంత అర్హత యేసుకు లేకుంటే ఆయన కోసం మరనించాల్సినంత పనిలేదు.

**ఆంకర్ బర్గ్:** ఔను. ఎందరు ఆ కాలంలో క్రైస్తవులనెదిరించి తిరగబడతారు?

**హిండ్సన్:** విశ్వాసుల నెదిరించేందుకు మొత్తం ప్రపంచం తిరగబడేలా ఉన్నాది. దీనిలో మనం జవాబు చెప్పవలసిన ఒక ప్రశ్న ఉన్నది, శ్రమల కాలంలో ఎవరైనా రక్షణ పొందుతారా అనేదే ఆ ప్రశ్న.

**ఆంకర్ బర్గ్:** దాన్ని గురించి మనం మాట్లాడబోతున్నాం. ఆరవ ముద్రతో ఈ చర్చను ముగిద్దాం.

**హిట్ఛ్ కాక్:** సరే ఆరవ ముద్రను విప్పినపుడు భూమిపై సమస్తం గందర గోళంగా మారిపోతుంటుంది. భయంకరమైన భూకంపం కలుగుతుంది. ఆకాశ నక్షత్రాలు రాలిపోతుంటాయి. సింహాసనాసీనుడైయున్న వానినుండి, గొర్రెపిల్ల నుండి తప్పించుకోడానికి ప్రజలందరూ కొండ గుహలలో దాక్కోడానికి ప్రయత్నిస్తుంటారు. అక్కడ సమస్తము ఊడి క్రింద పడిపోతుంటుంది. ఆకాశ నక్ష్యత్రాలు భూమిపై రాలుతాయని బైబిలు చెబుతున్నది. ఐతే, ఆకాశంలో నిజంగా ఉన్న నక్షత్రాలు రాలి అక్షరాలా క్రిందపడిపోతాయనుకోకూడదు. ఆకాశం నుండి రాలిపడే ఉల్కల గురించి, తోక చుక్కల గురించి వాక్యం చెబుతున్నది. కనుక, నేడు మనం లోకంలో సహజంగా చూస్తున్న వన్ని గందర గోళంగా మారిపోయి

పడిపోతుంటాయి. ప్రజలు కొండ గుహలలో, బండ సందుల్లో దాక్కోడానికి యత్నిస్తుంటారు. ఈ కాలంలో లోకం పైకి కఠినమైన తీర్పు రాబోతున్నది.

**ఆంకర్ బర్గ్:** మంచిది, ఆరవ అధ్యాయం చివరి వచనం, ఉగ్రత మహా దినం వచ్చింది. తాళజాలిన వాడెవడు అని ఉన్నది (17 వచనం). దీని ఆధారంగా సంఘం పైకెత్తబడటమంటే ఇదేనని తర్వాత శ్రమకాల మనీ కొందరన్నారు. మొదటి ఆరు, ఏడు శ్రమల్ని సాతాను కలిగిస్తున్నది అన్నారు. వీటిని దేవుడు కలిగించలేదన్నారు. మీరేమంటారు?

**హిట్చ్ కాక్:** ఔను. అన్నది నిజమే. సంఘం పైకెత్తబడటానికి ముందు ఉగ్రత. ఉగ్రత ఆరవ ముద్ర వద్ద మొదలౌతుంది కనుక, సంఘం అప్పుడే పైకెత్తబడుతుందని చెప్పారు. ఉగ్రత నుండి విశ్వాసులు తప్పించుకుంటారని వాగ్ధానమివ్వబడింది. ఈ అభిప్రాయంలోని సమస్య ఏమంటే గొర్రెపిల్ల యేసు ముద్రలన్నిటినీ విప్పడం వలన ఒక చిక్కు ఏర్పడుతున్నది. కనుక శ్రమల కాలంలోని తీర్పులు మరింత దగ్గరగా జరిగి శ్రమల కాలంలో వాటి తీవ్రత విపరీతంగా పెరిగిపోతుంటుంది. అందరం దాన్ని అంగీకరిస్తున్నాం. ఐతే ఈ ముద్రల్ని విప్పు తున్నది యేసు క్రీస్తే, కనుక మొదటి నాలుగు ముద్రలు, ఐదవ ముద్ర – అన్నిటినీ దేవుడే విప్పుతున్నందున ఇది దేవుని ఉగ్రత అనుకోవాలి.

ముందుకు వెళ్లే కొద్దీ అవి దేవుని ఉగ్రతలేనని మనం గుర్తిస్తాం గాని, ఇవి లోకంపైకి విడుదల చేయబడ్డాయనే సత్యాన్ని నిర్లక్ష్యం చేయలేము.

ఉగ్రత నుండి మినహాయింపు లభిస్తే, లోకం మీదికి రాబోతున్న శోధనల్లోంచి మనం తప్పించుకోవాలంటే, సంఘంగా మన మందారం పైకెత్తబడాలి, లేదా శ్రమకాలం ప్రారంభమవక ముందే, ఏడేళ్ళ కాలానికి ముందే పైకెత్తబడాలి.

**ఆంకర్ బర్గ్:** ఔను, మంచిది: వచ్చే వారం తప్పక చూడండి. దేవుడు కలిగిస్తున్న ఈ శ్రమల మధ్య, భూమిపైకి వస్తున్న ఈ తీర్పుల మధ్య ఆయన ఏం చేస్తున్నాడనే అంశాన్ని గురించి మనం పరిశీలించబోతున్నాము. దేవుడు కృపామయుడు, సువార్తను ప్రకటించేందుకు ఆయన 1,44,000 శాక్షుల్ని తీసుకుని వస్తున్నాడు. ఈ సాక్షులెవరు? వారేమి చేయబోతున్నారు? వారికి దేవుడెలాంటి అధికారాన్నిచ్చాడు? వాచ్చే వారంలో ప్రారంబించనున్నాము. ఇది మీరందరూ తప్పక చూస్తారని ఆశిస్తున్నాము.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**